విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 177 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 20 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 177 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 20 SATURDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# ఈనెల 22 నుండి అసెంబ్లీ సమావేశాలు-పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి

అమరావతి, 19 జూలై:ఈనెల 22వ తేదీ నుండి జరగనున్నఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ సమావేశాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు,శాసన సభాపతి సిహెచ్.అయ్యన్నపాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.రానున్న అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా చేపట్టాల్సిన బందోబస్థు ఏర్పాట్లపై వారు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు మరియు కొంతమంది శాసన మండలి సభ్యులు హాజరు కానున్ననేపధ్యంలో ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అసెంబ్లీ ప్రాంగణం అత్యంత ముఖ్యమైన సెక్యురుటీ జోన్ అని కావున ఎవరు బడితే వారు లోనికి ప్రవేశించకుండా,ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగని రీతిలో కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమోరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెక్యురిటీ,ఇతర బందోబస్తు



నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పోలీసు అధికారులు,సిబ్బందిని నియమించడం జరుగుతుందని కావున వారికి సకాలంలో తాగునీరు,ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు.వచ్చే అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22నుండి అసెంబ్లీ సమావేశాలు సుమారు 5రోజుల పాటు జరిగే అవకాశం ఉందని కావున సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో గ్యాలరీల్లో ప్లేకార్డులతో కొంతమంది ప్రవేశించిన సంఘటనలు చూశామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అసెంబ్లీ గ్యాలరీల్లోకి ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు.అంతేగాక గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోనికి అనుమతించాలని అన్నారు.ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు,9మంది శాసన మండలి సభ్యులు రానున్నారని కావున వారిని గుర్తించేందుకు అసెంబ్లీ సిబ్బందని ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేకంగా నియమించాలని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు ఆదేశించారు.అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి,మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.భద్రత విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని పోలీస్ శాఖ అధికారులను శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు.ఈసమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్,గుంటూర్ రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి,గుంటూర్ ఎస్పి సతీష్ కుమార్,ఎస్పిఎఫ్ ఎస్పి యం.శంకర్ రావు,గుంటూరు అదనపు ఎస్పి శ్రీనివాసరావు,విజయవాడ డిసిపి చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యురిటీ అధికారి కె.కృష్ణమూర్తి,భద్రయ్య తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడండి



అమరావతి: బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. చెరువులు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.గతంలో జరిగిన ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలతో గోదావరి కట్టలు బలహీనపడ్డాయని.. వాటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడే సమర్థత బయటపడుతుందని చెప్పారు. వాతావరణశాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించవచ్చని సూచించారు.

# బిల్కిస్ బానో కేసు.. దోషుల పిటిషన్ కొట్టేసిన సుప్రీం



దిల్లీ: బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్(శిక్ష తగ్గింపు) వచ్చేవరకు తమకు బెయిల్ మంజూరుచేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు.కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్ ఎలా అప్పీల్ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్ భగవాన్‌దాస్ షా, రాజు భాయ్ బాబూలాల్ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. 2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నవారికి 2022 లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో 2022 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బానో సుప్రీం తలుపుతట్టారు. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ.. వారి విడుదల చెల్లదని జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

# నిబంధనల ప్రకారమే జగన్‌కు భద్రత: ప్రభుత్వం



అమరావతి: కండిషన్‌లో లేని వాహనాలు ఇచ్చారని, భద్రత తగ్గించారని మాజీ సీఎం జగన్, ఆయన పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పుబట్టింది.జగన్‌కు ప్రస్తుతం జడ్‌ప్లస్ సెక్యూరిటీకి ఇచ్చే భద్రత ఉందని పోలీసుశాఖ నిర్ధరించింది. వాహనం ఫిట్‌నెస్‌పై వైకాపా చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తోసిపుచ్చింది. జగన్‌కు కేటాయించిన వాహనం పూర్తి ఫిట్‌నెస్‌తో ఉందని కండిషన్ చూసిన తర్వాతే వీఐపీకి కేటాయించామని అధికారులు స్పష్టం చేశారు. సౌకర్యంగా లేదని జగన్ కారు దిగి.. వాహనం ఫిట్‌గా లేదని ప్రచారం చేయడం తగదంటున్నారు.జగన్ కారు దిగిన తర్వాత అదే కాన్వాయ్‌లో ఆ వాహనం వెళ్లిందని ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. జగన్ వెంట వచ్చిన వాహనాలు నిలిపివేశారనే ప్రచారాన్ని కొట్టిపారేశారు. ర్యాలీలు, సభలకు అనుమతి లేదని, జగన్ వెళ్లే పరామర్శ కార్యక్రమానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని ఓ ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రస్తుతం జగన్‌కు భదత్ర కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# మద్యం అక్రమాలపై సీఐడీ దర్యాప్తు..

## వాసుదేవరెడ్డి పాత్రపై సంచలన విషయాలు

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ఏపీ సీఐడీ కూపీ లాగుతోంది. అక్రమాలు జరిగిన తీరుపై అధికారుల నుంచి వివరాలు సేకరిస్తోంది. విచారణలో భాగంగా మద్యం అక్రమాల్లో అప్పట్లో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా పని చేసిన వాసుదేవ రెడ్డి పాత్రపై సంచలన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా జగన్ ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమిషనర్ లకు ఫైళ్లు పంపకుండా నిర్ణయాలు తీసుకునేలా అధికారాలు ఇచ్చింది.ఉన్నతాధికారులను బదిలీ చేయించగలనంటూ వాసుదేవరెడ్డి బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. మద్యం కొనుగోళ్లలోనూ భారీగా అవకతవకలకు ఆయన తెరలేపారు. ఒకే రకమైన బ్రాండ్ మద్యాన్ని తెలంగాణ కంటే అధిక ధరకు కొనుగోలు చేసినట్టు విచారణలో సీఐడీ గుర్తించింది. వాసుదేవ రెడ్డి చేసిన అక్రమాలు అంచనాకు అందడం లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. బినామీ పేర్లతో కొన్ని డిస్టిలరీ వ్యాపారాల్లోకి ఆయన చొరబడినట్లు సీఐడీ చెబుతోంది. తక్కువ రేటు బ్రాండ్‌లను జగన్ ప్రభుత్వం గణనీయంగా తగ్గించేసింది. 2014-2019 మధ్యలో తక్కువ రేటు ఉన్న మద్యం బ్రాండ్‌లు 32 అందుబాటులో ఉంటే.. వాటిని వైకాపా ప్రభుత్వం రెండుకి కుదించింది. వాటినే అధిక ధరలకు విక్రయించి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకుందని సీఐడీ అధికారులు ఆరోపించారు. కొన్ని ప్రీమియం బ్రాండ్‌ల తరహాలోనే పేర్లు పెట్టి.. మద్యం ఉత్పత్తి, విక్రయాలు చేసినట్లు గుర్తించారు.జే బ్రాండ్ మద్యాన్నీ అధిక ధరలకు అమ్మి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకునట్లు నిర్ధరించారు. సబ్ లీజుల పేరుతో 11 డిస్టిలరీలను జగన్ అనుచరులు హస్తగతం చేసుకున్నట్లు విచారణలో సీఐడీ గుర్తించింది. జే గ్యాంగ్ హస్తగతం చేసుకున్న డిస్టిలరీల నుంచే 65 శాతం మేర వాసుదేవరెడ్డి మద్యం కొనుగోళ్లు చేశారు. 2014-19 మధ్య కాలంలో ఉన్న టాప్ 5 బ్రాండ్ల మద్యాన్ని 2019 తర్వాత కొనడం ఆపివేశారు. అప్పుల చెల్లింపుల కోసం మద్యం ఆదాయాన్ని, ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు రూ. 14,276 కోట్లు మళ్లించినట్టు గుర్తించారు.

# 22 నుంచి ఏపీ అసెంబ్లీ-ఐదు రోజుల సభ ? మళ్లీ ఓటాన్ బడ్జెట్ ?



అమరావతి: ఏపీలో కూటమి సర్కార్ రెండోసారి అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సిద్ధమవుతోంది. ఈ వారం జరిగిన కేబినెట్ భేటీలో 22 నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు నిర్ణయించారు.దీంతో సోమవారం అసెంబ్లీ సమావేశం కాబోతోంది. అదే రోజు జరిగే బీఏసీ భేటీలో అసెంబ్లీ సమావేశాల అజెండా, సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ సమావేశాల్లోనే బడ్జెట్ పైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.రాష్ట్రంలో మరోసారి అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జూలై 22న సోమవారం అసెంబ్లీ సమావేశమవుతుంది. తొలిరోజు ఉదయం ఉభయసభల్ని ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. ఆ తర్వాత బీఏసీ భేటీ నిర్వహిస్తారు. ఇందులో ఓటాన్ అకౌంట్ తో పాటు ఇతర అజెండా ఖరారు చేస్తర్నా. మరోసారి రాష్ట్రంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు వెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు తగినంత సమయం లేకపోవడంతో రెండు నెలలకు ఓటాన్ అకౌంట్ తీసుకునే అవకాశాలున్నాయి.అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఇవాళ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధికారులతో ఇవాళ భేటీ అయ్యారు. అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, అధికారులతో చర్చించారు. అనంతరం స్పీకర్, మండలి ఛైర్మన్ అధికారులతో సమావేశమై అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాల్లో ఆంక్షలు తగ్గించేలా పలు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఈ సమావేశాల్లో కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ గా సూర్యదేవర ప్రసన్నకుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

# ఏపీలో భారీ వర్షాలు.. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు



అమరావతి: బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేశారు.ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. మరోవైపు మంత్రి అనిత శ్రీవారి దర్శనం కోసం శుక్రవారం తిరుమల వెళ్లారు. అలిపిరి కాలినడక మార్గంలో కొండపైకి బయల్దేరారు.

# వాయుగుండంగా బలపడిన అల్పపీడనం.. ఏపీ వ్యాప్తంగా వర్షాలు



అమరావతి: బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. వాయవ్య దిశగా పయనించి.. పూరీ సమీపంలో శనివారం తెల్లవారు జామున తీరం దాటే అవకాశం ఉంది.ఆ తర్వాత క్రమంగా బలహీనపడనుంది. దీని ప్రభావంతో శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు అనంతపురం, శ్రీ సత్యసాయి, వై.యస్.ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యల కోసం 3 ఎస్డీఆర్ఎఫ్, 2ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తున్న వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# ఎపిజిఎల్ఐ సమస్యలను పరిష్కరించండి : యుటిఎఫ్



రాయల్ జర్నలిజం ( చింతకొమ్మదిన్నె ) జూలై 19 : జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయుల జీవిత బీమా పాలసీలకు సంబంధించిన వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. శుక్రవారం నాడు ఏపీజీఎల్ఐ కార్యాలయంలో జీవిత బీమా సహాయ సంచాలకులు రమేష్ బాబు ని యుటియఫ్ కడప జిల్లా శాఖ పక్షాన కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ చాలామంది ఉద్యోగ ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందారని వారి పాలసీల గడువు ముగిసి రెండు సంవత్సరాలు పూర్తయిన ఫైనల్ చెల్లింపులు జరగడంలేదని తెలిపారు. అలాగే చనిపోయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన పాలసీ సొమ్ములు చెల్లించడం లేదని,ప్రతినెల ఉద్యోగులు జీవిత బీమా సంస్థకు ప్రీమియం చెల్లిస్తున్నప్పటికీ మిస్సింగ్ క్రెడిట్ ఎక్కువగా ఉన్నాయని మిస్సింగ్ క్రెడిట్ ను నమోదు చేయడంలో జాప్యం జరుగుతున్నదని దీనిని వెంటనే నివారించి ఎపిజిఎల్ఐ ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు అందవలసిన అన్ని సదుపాయాలు సకాలంలో అందేలాగున చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు సురేష్ కుమార్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు అధికారులు అధిక ప్రాధాన్యతనివ్వాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 19 : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు అధికారులు అధిక ప్రాధాన్యతనిచ్చి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటి పురోగతిపై చర్చ జరిగింది. బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఏదైనా ఘటన జరగగానే ప్రాథమిక విచారణ చేయాలన్నారు. నిబంధనలను అనుసరించి తక్షణమే చార్జ్ షీట్ వేయాలన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. వైద్య ధ్రువీకరణ పత్రాల జారీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుతం 47 కేసులకు నష్టపరిహారం అందించడానికి దస్త్రాలు సిద్ధం చేశామన్నారు. నిధులు విడుదల కాగానే నేరుగా బాధితులకు చేరుతాయన్నారు. అధిక నిధులు కావాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ప్రస్తుతం 83 కేసులు విచారణలో ఉన్నాయన్నారు. భూమి కేటాయింపులు, ఉద్యోగం నియామకాలపై చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులను సత్వరమే ఎలా పరిష్కరించాలో అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీ గ్రామాలను గుర్తించాలన్నారు. ఏ గ్రామాలలో ఎంత భూమి అవసరత ఉందో, ఎంత భూమి కావాలనే అంశాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అవసరమైన స్మశానభూమి కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమలులో అడ్డంకులను తొలగించేలా చూస్తామన్నారు. అద్దంకి గోవాడలో తక్షణమే స్మశాన భూమి కేటాయించాలన్నారు. మాదకద్రవ్యాలు నిరోధించడానికి పోలీసు అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బాధితులకు భరోసా కల్పించే తక్షణమే సహాయ సహకారాలు అందించేలా చూస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ చెప్పారు. ఘటనలు జరిగిన ప్రాంతాలకు తక్షణమే పోలీసులు వెళ్లి విచారించేలా చర్యలు తీసుకుంటామన్నారు. చార్జిషీటు తక్షణమే నమోదు చేస్తామన్నారు. గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తామని చెప్పారు. ప్రజలలో సామాజిక చైతన్యం తీసుకువస్తామన్నారు. అట్రాసిటీ కేసులలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు అన్నారు. కేసులలో ఎదురయ్యే సమస్యలన్నీ పరిష్కరిస్తామని వివరించారు. ఈ సమావేశంలో చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య, జిల్లా కమిటీ కన్వీనర్ రాజాదిబోరా, కమిటీ సభ్యులు కట్టా శ్రీనివాసరావు, పి ప్రసాద్ రావు, టి సురేష్, జి రాజారావు, జి నాగమణి, అనుబంధశాఖల జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, డిఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల పరి రక్షణ మన బాధ్యత



రాయల్ జర్నలిజం (లక్కిరెడ్డిపల్లి) జూలై 19 : లక్కిరెడ్డిపల్లి మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు కే.కృష్ణ, కె జయచంద్ర నాయుడు హిందూ దేవాలయాలను మరియు ఆస్తులను పరిరక్షించాలని కోరారు. గత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం దేవాదాయ శాఖ భూములను, ఆస్తులను దోచుకున్నారు. అంతేకాదు ఆస్తులను బినామీ పేర్ల పై రాయించడం జరిగింది. అదే విధంగా తిరుమల దేవస్థానంలో పరిపాలన విభాగం ఇతర మతస్థులకు ఇచ్చి లడ్డు ప్రసాదాలు సరైన నాణ్యత లేక పోవడం భక్తులకు సరైన సదుపాయాలు కల్పించక పోవడం లాంటి కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. దేవాదాయ శాఖ భూములు మరియు ఆస్తులపై సమగ్రమైన విచారణ జరిపి ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి రాజకీయ నాయకులైన వారిని బహిష్కరించి ఒక ప్రత్యేక మైన చట్టం ద్వారా రాజకీయంలో నుంచి తొలగించేలా చూడాలని భావించారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి ధర్మ పీఠాధిపతులు, స్వాములు దేవాదాయ శాఖ భూములపై ఆస్తుల పై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 19 : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వెలూర్ సిఎంసి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాయచోటి వాస్తవ్యులు త్రిషిత కు అత్యవసరముగా రక్తము అవసరము కాగా లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి కు తెలిసిన వెంటనే వెలూర్ సిఎంసి హాస్పిటల్ కు 6 మంది రాయచోటి నుంచి వెళ్లి లయన్ పి ఎస్ హరనాథ్ రెడ్డి, కిషోర్ కుమార్ ,ఆనంద్ నాయుడు, జి.రామకృష్ణ, రా రాజు, ఎం.సురేష్ కుమార్ రెడ్డి రక్తదానం చేయడం జరిగిందని జి.ఎం.టి – కొ ఆర్డినేటర్ లయన్ పి ఎస్ హరనాథ్ రెడ్డి తెలిపారు. అనంతరం రక్తదాతలు మాట్లాడుతూ రాయచోటి వాస్తవ్యులు త్రిషిత కు రక్తం అవసరము కాగా మా వంతుగా మేము స్వచ్ఛందంగా వెళ్లి రక్త దానం చేయడం జరిగిందని అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజలందరూ స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానము చేసి రక్త కొరత లేకుండా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిషిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దల బి.సి.జి.టీకా పై జామియా మసీద్ జమాత్ కు అవగాహన

## హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ



రాయల్ జర్నలిజం ( వాయల్పాడు ) జులై 19 : క్షయ వ్యాధి లేని సమాజం కొరకే పెద్దలకు బి.సి.జి టీకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మరియు టి.బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు వాయల్పడు మండల కేంద్రం లోని జామియా మసీద్ నందు శుక్రవారం నమాజు లో పెద్దల బి.సి.జి.టీకా ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై ప్రతీ సోమ, గురువారాల్లో పెద్దలకు టి.బి.జబ్బు రాకుండా బి.సి.జి. టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేస్తారని తెలిపారు. 60సం పైబడిన వారు, షుగర్ వ్యాధి గ్రస్థులు, బీడీ, సిగరెట్ త్రాగువారు, టి.బీ. జబ్బు వచ్చి తగ్గిపోయి బాగైన వారు, టి.బి.రోగి కాంటాక్ట్స్, ఎత్తుకు తగ్గ బరువు 18 కంటే తక్కువ ఉన్న వారు పై తెలిపిన ఆరు వర్గాలవారు బి.సి.జి. టీకా తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అనంతరం నమాజు తర్వాత బి.సి.జి. టీకాలు వేశారు. వేసుకున్న వారితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ ముతవల్లి అబ్దుల్ అజీమ్, సెక్రెటరీ బషీర్ ఆర్.ఆర్.ఎస్. కోఆర్డినేటర్ ఖాదర్ బాషా, ఎమ్.పి.హెచ్.ఈ.ఓ. రామాంజులు, పర్యవేక్షకులు శారదా, ఎస్.టి.ఎల్.ఎస్. భూపతి, సి.హెచ్.ఓ., అమృత, ఏ.ఎన్.ఎమ్ సరోజమ్మ, కృష్ణకుమారి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 19 : జర్నలిస్టుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయి రెడ్డి పై చర్యలు తీసుకోవాలని బాపట్ల జర్నలిస్టులు ధ్వజమెత్తారు. మీడియా సంస్థల అధినేతలపై విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరశిస్తూ శుక్రవారం పట్టణంలో నిరశన ర్యాలి నిర్వహించారు. అనంతరం స్థానిక కలక్టరేట్ లో జిల్లా కలక్టర్ వెంకట మురళి ని కలిసి విజయసాయి రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మరియు సివిఆర్ న్యూస్ రిపోర్టర్ వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ నిరంతరం ఎన్నో కష్టాలకు ఒడిదుడుకులకు ఓర్చుకుంటూ నిరంతరం తమ సేవలను అందించే జర్నలిస్టులపై మరియు మీడియా సంస్థలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతో హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు సర్వ సాధారణంగా మారాయన్నారు. జీతబత్యాలు లేకపోయినప్పటికీ ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో కష్టాలను ఓర్చుకుంటూ సమాజహితానికి తమ వంతు కృషి చేసే జర్నలిస్టులపై ఇటువంటి చర్యలను మానుకోవాలన్నారు. జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయి రెడ్డి తక్షణమే తన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపాన తెలపాలను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా యూనియన్లకు అతీతంగా నిరశనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి మరియు హెచ్.ఎం.టివి రిపోర్టర్ బత్తుల సురేష్, బాపట్ల జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ఆంధ్రజ్యోతి విలేకరి ధనరాజు, ప్రజాశక్తి విలేకరి సుభాని, ప్రైమ్9 న్యూస్ విలేకరి విన్నకోట శ్రీనివాసరావు, ఏబిఎన్ న్యూస్ రిపోర్టర్ మురళి, మహా న్యూస్ విలేకరి ప్రసాద్, టివి5 విలేకరి దీపక్, బి.ఆర్.కే న్యూస్ మరియు బిసిటి న్యూస్ విలేకరి రాజా రమేష్, సువర్ణ రాజు, బొట్టు కృష్ణ పాల్గొన్నారు.

# రాముడు యువ సేన ఆధ్వర్యంలో రక్తదానం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 19 : వెల్లూరు లో సిఎంసి హాస్పిటల్ లో రాయచోటి కి చెందిన 25సం స్త్రీ హాస్పిటల్ చేరారు అకస్మాత్తుగా రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వెంటనే రాయచోటి రాముడు యువ సేన వ్యవస్థాపకుడు ఆవుల బిందు రెడ్డి ను ఆమె బంధువులు సంప్రదించడంతో వెంటనే స్నేహితుడు మల్లీ మరియూ భూషణ్ పిలిపించి %బా ంజవ% రక్తం అందజేశారు దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పినట్లు వ్యవస్థాపకుడు ఆవుల బిందు రెడ్డి తెలిపారు తాము రక్తం అవసరమైన వారికి అన్నివేళలా ముందుండి తమ సంస్థ ద్వారా వీలైనంతవరకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు రక్తదానం ప్రాణదానం తో సమానం అని యువకులు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందని ఈ విషయం గమనించి యువకులు రక్తదానం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో భూషణ మరుయు లక్ష్మి పాల్గొన్నారు.

# వరద సమయాల్లో అప్రమత్తంగా ఉండాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 19 : వర్షాలు అధికమై వరద వస్తే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. కొల్లూరు మండలం కృష్ణా నది అరవింద వారధి, పెసర్లంక, చిలుమూరులంక, సుగ్గనలంక, పెద్దలంక, చింతర్లంక గ్రామాల్లో జిల్లా కలెక్టర్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వరద ప్రమాదానికి గురయ్యే గ్రామాలలో ప్రజలతో మాట్లాడారు. గత అనుభవాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వరద ముంపు, విపత్తు రాకముందే ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. లంక గ్రామాలలోని ప్రజలంతా అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం విపత్తు నిర్వహణపై జిల్లా అధికారులతో కొల్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రజల ప్రాణాలు చాలా విలువైనవని, ఎవరికి ఎలాంటి హాని జరగరాదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. కృష్ణానది లంక గ్రామాలకు ముంపు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక వర్షాలు కురుస్తాయని ప్రకటనతో కృష్ణా నది ప్రకాశం బ్యారేజీలోకి వరద నీరు చేరితే దిగువకు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. నీరు అధికమైతే ఆరు లంక గ్రామాలలోని 14 ఆవాస ప్రాంతాలకు నీరు చేరుతాయన్నారు. ప్రస్తుతం 56 బోట్లు, 100 మంది గజ ఈతగాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్ డి ఏ సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లంక గ్రామాల వద్ద పడిన గండి పూడ్చడానికి తాత్కాలిక, ప్రణాళిక శాశ్వత ప్రణాళికను రూపొందించి తక్షణమే నివేదిక పంపాలన్నారు. అధిక వర్షాలతో లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. అంటు వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విపత్తు నిర్వహణ సామగ్రి సమకూర్చుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే సమస్యలు తలెత్తకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో బ్లీచింగ్ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్య రాకుండా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం జరగకుండా అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులకు అడ్డంగా చెట్లు కూలినా, గోడలు కూలిపోతే తక్షణమే తొలగించడానికి సహాయక చర్యలకు అవసరమైన యంత్రాలు మండల కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలన్నారు. సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలించడానికి అవసరమైన వాహనాలు ముందుగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ కి 12 అడుగులకు వరద నీరు మించితే నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మొదటి హెచ్చరికగా భావించి గ్రామస్తులు బయటకు రావడానికి సిద్ధంగా ఉండి అధికారులకు సహకరించాలన్నారు. నీటి ప్రవాహం పెరిగే కొద్దీ లంక గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. వరద విపత్తు నేపథ్యంలో అనుబంధశాఖల అధికారులంతా అందుబాటులో ఉండాలన్నారు. పునరావాస కేంద్రాలలో మంచి భోజనం ఏర్పాటు చేయడానికి నిత్యవసర సరుకులు, గ్యాస్ సిలిండర్లు ముందుగా నిల్వ చేసుకోవాలన్నారు. అధికారులు అజాగ్రత్తతో ఉండరాదని హెచ్చరించారు. ఎక్కడ ఏ సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం సర్వనాశనం



రాయల్ జర్నలిజం ( రాజంపేట ) జులై 19 : రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని రాజంపేట తెలుగు తమ్ముళ్లు విమర్శించారు. రాజ్యసభ సభ్యుడైన మేడా రఘునాథరెడ్డి ప్రజా సమస్యలు పక్కదారి పడుతున్నాయనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వారు ఎద్దేవా చేశారు. గడచిన సైకో, నియంత, నికృష్టమైనపాలనలో వ్యవస్థలు నిర్వర్యమైపోయాయని, అవినీతి వేళ్ళూనుకుపోయిందని. హత్యా రాజకీయాలను పెంచి పోషించారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి ఇంటికి పంపించారన్నారు. ఇప్పటికైనా ప్రజా రంజకమైన పాలన అందించే ప్రస్తుత పాలన మీద విమర్శలు మానుకొని తమ పని చేసుకోవాలని వారు హితవు పలికారు. కేవలం రాజ్యసభ సభ్యుడిననే ఉనికి కోసమే ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పట్టణ అధ్యక్షుడు డిఎల్ ఆర్ మనీ. మాజీ టిడిపి మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనీయం

## ప్రధానోపాధ్యాయులు మడి తాటి నరసింహారెడ్డి



రాయల్ జర్నలిజం ( రాయచోటి) జులై 19 : విద్యార్థులు చిన్ననాటి నుండే వినూత్నంగా ఆలోచించే విధానాన్ని పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతుల విద్యార్థులకు ప్రాజెక్టుల ప్రదర్శన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇతరులతో పోటీపడి బాగా చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విజయభాస్కర్, దేవ ప్రసాద్ రెడ్డి, జోసెఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన దేవాదాయ శాఖ కు చెందిన 42 ఎకరాల మాన్యం భూములకు మోక్షం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 19 : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో అన్యాక్రాంతమైన దేవాదాయ శాఖకు చెందిన 42 ఎకరాల మాన్యం భూములకు మోక్షం వచ్చింది. అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దేవపట్ల రెవెన్యూ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా వైకాపా నాయకుల ఆధీనంలో ఉన్న ఆవుల మాన్యం భూములను ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని సర్వేనెంబర్ 330లో 37. 06 ఎకరాలు , సర్వే నెంబర్ 506లో 4.28 ఎకరాలు, సర్వే నెంబర్ 570లో 0.5 ఎకరాల మాన్యం భూములకు సరిహద్దులు నిర్ణయించి శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులకు స్వాధీనపరిచారు. ఇదే మండలంలో వైకాపా నాయకుల ఆధీనంలో ఉన్న మరికొన్ని ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనపరచుకునేందుకు రెవెన్యూ అధికారుల బృందం విచారణ చేపట్టింది. త్వరలోనే మరిన్ని భూములు ప్రభుత్వానికి స్వాధీనం కానున్నాయి.

# అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

- మండలంలో నీటి సమస్య తలెత్తకూడదు
- మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు
- రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( చిన్నమండెం ) జులై 19 : అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో అభివృద్ధికి నోచుకోని చిన్నమండెం మండలంలో అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అధికారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పైప్లైన్ లీకేజీ ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టిసి బస్సులు సకాలంలో నడపాలని బస్టాండ్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచి బస్టాండ్ నందు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెగా డీఎస్సీ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా అరుపులైన పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అదేవిధంగా డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేసి డ్వాక్రా సంఘాలను బలేపేతం చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ అధికారులు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేయాలని ప్రస్తుతం వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజులలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అధికారులు ప్రభుత్వ పథకాలు అమలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, ఎంపీపీ సుధా మాధురి, ఎంపీడీవో రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన కారంచేడు మండల సర్వసభా సమావేశం



రాయల్ జర్నలిజం (కారంచేడు) జూలై 19 : కారంచేడు మండల సర్వసభ సమావేశం శుక్రవారం ఎంపీపీ నీటికట్టు వాసు బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను సభ్యులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. దగ్గుబాడు గ్రామ పరిధిలో డెంగ్యూ మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని పీహెచ్సీ వైద్యులు తక్షణం గ్రామంలో ఆశా వర్కర్లతో డెంగ్యూ మలేరియా కేసులపై దృష్టి సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యులు మాట్లాడుతూ తక్షణం డెంగ్యూ మలేరియా కేసులపై దృష్టి సారిస్తామని అన్నారు. వైస్ ఎంపీపీ సుబ్బారావు మాట్లాడుతూ 100 రోజుల ఉపాధి హామీ పని కారంచేడు గ్రామంలో నిర్వహించలేదని తక్షణం 100 రోజుల పని ఉపాధి హామీ కూలీలకు కల్పించాలని కోరారు. మండలంలోని వివిధ సమస్యలపై అధికారుల దృష్టికి సభ్యులు తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కొమ్మమూరు కెనాల్ గండ్లు పూడ్చిన తెలుగు తమ్ముళ్లు

### పోతుకట్ల నేతలకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు



రాయల్ జర్నలిజం (కారంచేడు) జూలై 19 : గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన కొమ్మమూరు కాలువ గండ్లను పూడ్చేందుకు తెలుగు తమ్ముళు కదిలారు. పోతుకట్ల సమీపంలోని కొమ్మమూరు కెనాల్ కు పలుచోట్ల గండ్లు పడ్డాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో సాగుకు సన్నద్ధమవుతున్న తరుణంలో నీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గండ్లను ఇసుక బస్తాలు, మట్టిని తీసుకువచ్చి కట్టలను పట్టిష్టపరిచారు. దీంతో ఆ ప్రాంత రైతులు ఆనంద వ్యక్తం చేశారు. గండ్లను పూడ్చి పొలాలను వరదనీటితో ముంచేత్తకుండా కాపాడిన పోతుకట్ల తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అభినందించారు. పోతుకట్ల మాజీ సర్పంచ్ మానం హరిబాబు చూపిన చొరవను ఎమ్మెల్యే ఏలూరి ప్రశంసించారు.

## మట్టి విగ్రహాలే ముద్దు !! పీఓపి విగ్రహాలు వద్దు

### కమిషనర్ పి.ఆర్.మనోహర్ వెల్లడి



రాయల్ జర్నలిజం ( బి కొత్తకోట ) జూలై 19 : మండలంలోని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రజలు మట్టి విగ్రహాలే ఏర్పాటు చేసుకోవాలని బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు కలిగించే పిఓపి బొమ్మలు ఏర్పాటు చేస్తే 200 శాతం జరిమానా విధించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. అదేవిధంగా పిఓపి విగ్రహాలు తయారీ చేయరాదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పిఓపి విగ్రహాలు తయారుచేసిన, ఏర్పాటు చేసిన జరిమానాలు తప్పవని హెచ్చరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మండల ప్రజలు మట్టి వినాయకుని విగ్రహాలే ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. అలాగే బి.కొత్తకోట పట్టణంలోని మట్టి వినాయక విగ్రహాలు తయారీ కేంద్రాన్ని నగర పంచాయతీ అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఏఈ రాజేంద్ర, నగర పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, మరియు ఫీల్డ్ ఇంజనీర్ సందీప్, పాల్గొన్నారు.

## రొట్టెల పండగలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 19 : రొట్టెల పండగ ను పురస్కరించుకుని జమాలుల్లా బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కులమతాలకు అతీతంగా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి మంత్రి మండిపల్లి రొట్టెల పండుగ సందర్భంగా దర్గా దగ్గరికి విచ్చేసిన వందలాదిమంది మహిళలు పలు సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి విన్నవించుకున్నారు. సమస్యలకు పరిష్కరిస్తానని మహిళలకు హామీ ఇచ్చిన మంత్రి మండిపల్లి శుక్రవారం రోజు రొట్టెల పండగను పురస్కరించుకొని ఈద్గా వెనకవైపు ఉండే జమాలుల్లా బాబా దర్గాలో పూలచాదర్ ను దర్గాపై కప్పి దర్గా మౌలిసాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజలందరూ కులమతాల కచ్చితంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.. రొట్టెల పండుగ సందర్భంగా దర్గా దగ్గరికి వచ్చిన వందలాది మంది మహిళలు పలు సమస్యలను మంత్రిగారికి విన్నవించారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల కాధర్ బాషా మరియు మైనారిటీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం



రాయల్ జర్నలిజం ( కురబలకోట ) జూలై 19 : తంబళ్లపల్లి నియోజకవర్గంలోని కురబలకోటమండలం లో గత నెల 12వ తారీకు న సర్వసభ సమావేశాన్ని ఏర్పాటుచేసిన మండల అధికారులు ఫోరమ్ లేక సమావేశాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరిగి సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చెయ్యగా మరోసారి కురబలకోట మండల సర్వసభ సమావేశం వాయిదా పడింది. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అధ్యక్షతన తెలుగు దేశంపార్టీ నాయకులూ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ను అనుచిత వ్యాఖ్యలతో అవమానించిన ఎంపీపీ దస్తగిరి,జడ్పీటీసీ బైసాని జ్యోతి బైసాని చంద్రశేకర్ లు క్షమాపణ చెప్పాలని నిలదీసేందుకు అక్కడికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ దస్తగిరి,జడ్పీటీసీ బైసాని జ్యోతి భర్త బైసాని చంద్రశేకర్ ఎంపీటీసీలు ఎవ్వరూ సభకు హాజరు కానందు వలన, ఎంపీటీసీలు ఎవ్వరూసభకు రాకపోవడంతో సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీనుండి ఎన్నికల కో ఆర్డినేటర్ మల్లికార్జున్ నాయుడు, టీడీపీ వాణిగ్యవిభాగాల అధ్యక్షులు ఎల్లా రెడ్డి,డి.ఆర్ వెంకటరమణ రెడ్డి ,పిచ్చల వాండ్లపల్లి సర్పంచ్ సురేంద్ర,బీసీ సెల్ అధికార ప్రతినిధి సదాశివ,తెలుగుయువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,పులగంటి సూరి,ప్రసాద రావు,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి సదాశివ,పార్లమెంట్ కార్యదర్శి మోహనరెడ్డి, రాజంపేట పార్లమెం ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా,మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి శేకేర్,బిజేపీ రాజా రెడ్డి,బూత్ ఇంచార్జి లక్ష్మన్న,ఉత్తరాది శ్రీనివాసులు,మునీంద్ర,శంకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి ,చంద్ర శేఖర్ రాజు, శివశంకర్,నరసింహులు, మల్లికార్జున ,ఆలం వల్లి టీడీపీ కార్యకర్తలు నాయకులూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 15 ఏళ్ల నుండి రాయచోటి ఏ విధమైన అభివృద్ధి చెందిదో ప్రజలకు తెలుసు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 19 : రాయచోటిలో గత 15 సంవత్సరాల నుంచి ఏ విధమైన అభివృద్ధి చెందిందో ప్రజలందరికీ తెలుసు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయన అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని అనంతరం మీడియాతో మాట్లాడారు. గత వైసిపి హయాంలో హంగు, ఆర్భాటాలు తప్ప రాయచోటి ప్రాంతానికి ఏ విధమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి పై తాను ఏ చర్చకైనా సిద్ధంగా ఉన్నానని మంత్రి అన్నారు. వైసిపి వాళ్ళు రాయచోటిని జిల్లా కేంద్రం చేశామని సంకలు గుద్దుకుంటున్నారనీ, భౌగోళికంగా రాయచోటి అన్ని ప్రాంతాలకు దగ్గర ఉంది కాబట్టే జిల్లా కేంద్రం ను చేయగలిగారని మంత్రి అన్నారు. జిల్లా చేసినప్పటి నుండి ఈరోజు వరకు రాయచోటి కి ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదంటూ ఆరోపించారు. రాయచోటి జిల్లా కేంద్రం కాకముందే రింగ్ రోడ్డు ఉందన్నారు. జిల్లా ఏర్పాటు అయిన తర్వాత ఏ విధమైన నిర్మాణాలు చేపట్టలేదనీ ఆరోపించారు. కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగుతున్నాయనీ, కలెక్టర్, ఎస్పీ బంగ్లాలు, వివిధ జిల్లా శాఖల కు సంబంధించిన కార్యాలయాలు నేటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. ఎక్కడా లేని విధంగా అందరూ ముక్కున వేలు వేసుకునే విధంగా ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొని సుమారు 10 కోట్లు వ్యయంతో వైసిపి ఆఫీసును నిర్మిస్తున్నారనీ అదే చొరవ, చనువు, ప్రేమ రాయచోటి ప్రజలపై ఉండి ఉంటే ఏ మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకు వెళ్లేవారని ఆయన ఆరోపించారు. అవన్నీ పక్కనపెట్టి వైసిపి వారు ఆదాయాన్ని, ఆస్తుల ను పెంచుకున్నారనీ ధ్వజమెత్తారు. రాయచోటి మున్సిపాలిటీ గ్రేడ్ వన్ కాబట్టి అక్కడకి వచ్చే నిధులు తో కొద్దో గొప్పో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గడిచిన 15 ఏళ్లలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కానీ, ఈ ప్రాంత వాసి అయిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కానీ రాయచోటి ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే బండారుకు ఘన స్వాగతం పలికిన ఎంపీటీసీలు, సర్పంచులు

కొత్తపేట జూలై 19 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి, కొత్తపేట మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హెూదాతో మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వచ్చిన బండారు సత్యానందరావుకు అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు ఘన స్వాగతం పలికారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణ ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి నీరు చేరేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 19 : ప్రతి ఇంటికి నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈని ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి మండలం ఏపిలవంకపల్లి, గొర్ల ముదీడు గ్రామములో ప్రతి ఇంటికి నీరు చేరేలా చూడాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈ ప్రసన్నకుమార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి ట్రాక్టర్ ఎక్కడ వరకు వెళ్తే అక్కడ వరకు వెళ్లి నీటిని వదిలెలా చూడాలని ఈఓపిఆర్ డికి తెలిపారు. త్వరలో కాలువలు మంజూరు అయ్యేలా చూస్తానని జిల్లా కలెక్టర్ గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ ప్రసన్న కుమార్, ఈఓ పిఆర్ డి, ఎంపిడిఓ, విఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు.

## రాహుకాల పూజలో పాల్గొన్న మహిళ భక్తులు



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 19 : రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులందరూ రాహు కాల పూజలు నిర్వహించారు. వారికి దేవస్థాన అర్చక స్వామి శంకరయ్య స్వామి వారు అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందించారని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి శ్రీ డివి రమణారెడ్డి తెలియజేశారు.

## ఆరు వర్గాల వారికి బి.సి.జి టీకా తప్పనిసరి

### హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ



రాయల్ జర్నలిజం (కలకడ) జులై 19 : ఆ ఆరు వర్గాల వారు బి.సి.జి.టీకా తప్పనిసరిగా తీసుకోవాలని ,క్షయ వ్యాధి లేని సమాజం కొరకే పెద్దలకు బి.సి.జి టీకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టినదని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మరియు టి.బి. పర్యవేక్షకులు ప్రభాకర్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఎర్రకోటపల్లి వైద్యులు డాక్టర్ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు పెద్దల బి.సి.జి.టీకా ప్రాముఖ్యత మరియు డయేరియా నివారణ చర్యలు, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సావాలు, లెప్రసి సర్వేలపై అవగాహన కల్పించారు. 60సం పై బడిన వారు, షుగర్ వ్యాధి గ్రస్థులు, బీడీ, సిగరెట్ త్రాగువారు, టి.బీ.జబ్బు వచ్చి తగ్గిపోయి బాగైన వారు, టి.బి.రోగి కాంటాక్ట్స్,ఎత్తుకు తగ్గ బరువు 18 కంటే తక్కువ ఉన్న వారు పై తెలిపిన ఆరు వర్గాలవారు బి.సి.జి.టీకా తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. ఇకపై ప్రతీ సోమ, గురు వారాలలో బి.సి.జి.టీకాలు సంబంధించిన ఆరోగ్య కేంద్రాల్లో వేస్తారని తెలిపారు. అనంతరం పాపిరెడ్డిగారిపల్లి లోని మసీద్ లో మత పెద్దల ఆధ్వర్యం లో జమాత్ బి.సి.జి.టీకా టీకా పై అవగాహన కల్పించామని తెలిపారు. అనంతరం డయేరియా డెంగీ నివారణ చర్యలు లో భాగంగా చేతుల శుభ్రత లోని 6 దశలను మరియు ఓ.ఆర్.ఎస్. ద్రావనము ఎలా తయారు చేసుకోవాలి అని చేసి చూపించారు. పాఠశాల విద్యార్థులు తో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి జయరామయ్య, పి.హెచ్.ఎన్. సుబ్బరత్న, పర్యవేక్షకులు వెంకటేస్వరరావు, ఏ.ఎన్.ఎమ్. లు వాణి, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే



భీమవరం జులై 19: జాతీయస్థాయి విద్యాసంస్థల్లో అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్ ఆర్ కే ఆర్ లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించుట అభినందించదగిన విషయమని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్య అన్నారు. స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెసిబి వియన్ ఆదిత్య మాట్లాడుతూ విదేశాల్లో కూడా ఎస్ ఆర్ కె అలుమిని ఉన్నత శిఖరాల గ్రహించి కళాశాల భక్తికి తమ వంతు సహకారం అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు సాగిప్రసాదరాజు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలలో విద్యను అందించే విధంగా నిరంతరం అధ్యాపకులకు విద్యార్థులకు నూతన టెక్నాలజీని అందించే విధంగా శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల గౌరవ ఉపాధ్యక్షులు పి కృష్ణంరాజు, ఎస్వి రంగరాజు, కళాశాల పాలకవర్గం సభ్యులు సాగి సత్య ప్రతివర్మ, డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. సాగి రామకృష్ణంరాజు 91వ జయంతి పరిష్కరించుకొని సాయి రామకృష్ణంరాజు విగ్రహానికి జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలు అందించారు.

# మేమున్నాం... ఆదుకుంటాం.. వరద బాధితులకు కలెక్టర్ భరోసా



ఏలూరు/వేలేరుపాడు,జులై 19 (రాయల్ జర్నలిజం ):బాధితులకు కలెక్టర్ విజ్ఞప్తి: పెద్దవాగు వరద ముంపునకు గురైనా వేలేరుపాడు మండలం అల్లూరినగర్ వాసులను పరామర్శించి భరోసాను నింపిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్. ప్రజలను ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులను అత్యవసరంగా వరద సహాయ కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్. వరద సహాయక కేంద్రాలలో బాధితులకు భోజన, వసతి సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మానవత్వం చాటిన సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



నూజివీడు/ఏలూరు,జులై 19 (రాయల్ జర్నలిజం): నూజివీడు మండలం దేవరగుంట గ్రామానికి చెందిన సుమారు 65 మంది కలిసి ఒక ప్రవేటు వాహనంలో గురువారం ఉదయం జంగారెడ్డిగూడెం గూడెం సమీపంలో గల గుబ్బల మంగమ్మ తల్లి దర్శనానికి వెళ్లిన భక్తులు అకస్మాత్తుగా ఒక్కసారిగా వచ్చిన వరదల్లో గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో చీకటి అరణ్యంలో చిక్కుకున్న 65 మంది భక్తులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ఇక దేవుడే మనల్ని రక్షించాలని అనుకొని గుబ్బల మంగమ్మ తల్లికి మొక్కుకొని తల్లిని వేడుకుంటున్న సమయం అదే గ్రామానికి చెందిన భక్తుడు వంకాయలు హరిబాబు స్పందించి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వర్యులకు సమాచారం అందించగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు ఆర్. టి. సి. డిపో మేనేజరు, ఇతర అధికారులతో మాట్లాడి తక్షణమే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి సురక్షిత ప్రాంతానికి తరలించాలని అధికారులకు ఆదేశించిన మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆదేశించన వెంటనే ఆర్. టి. సి. డిపో మేనేజరు ఒక ప్రత్యేక బస్సు ను ఏర్పాటుచేసి భక్తులను వారి గమ్య స్థానాలకు చేర్చిన ఆర్.టి.సి. సిబ్బంది, ప్రాణాలతో తిరిగి వస్తామో లేదో అని అధైర్య పడే సమయంలో మా మనవి ఆలకించి మమ్మల్ని ప్రాణాలతో ఇంటికి సురక్షితంగా చేర్చిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి జీవితాంతం ఋణ పడివుంటామని భక్తులు వారి కృతజ్ఞతను, ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మంత్రిని మునుపెన్నడూ మేము చూడలేదని కలకాలం మీరే మాకు ఎమ్మెల్యేగా గా ఉండాలని ఆ గుబ్బల మంగమ్మ తల్లిని కోరుకుంటున్నామని వారి హర్షాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రసబసాగా మారిన మండల సర్వ సభ్య సమావేశం

**మావతి, దిండు నాగ లక్ష్మిలు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ ను కూడా త్వరలో కలిసే ఆలోచనలో ఉన్నాము ఎంపీటీసీ లు తెలియజేశారు.**



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జులై 19 : కర్లపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశన్ని ఎంపీటీసీ లు బాయ్ కాట్ చేశారు. బాపట్ల నియోజకవర్గం లోని గత పాలుకులు తమ సెగ్మెంట్ లోని అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వకుండా ఆటంకంపరిచరాని ఆరోపణలు చేశారు. ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు కర్లపాలెం మండల కార్యాలయం అవినీతి కి నిలయంగా మారిందన్నారు. ఎంపీటీసీ లకు తెలియకుండా అధికారులు కోట్ల రూపాయలు బిల్లులు పెట్టుకొని అవినీతి కి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. క్యాష్ పుస్తకాలు మాకు చూపించాలని అధికారులను డిమాండ్ చేశారు. కర్లపాలెం జగనన్న కాలనీలో పేదలకు అందచేసే ప్లాట్లలో చెరువులోని బురదను మెరకగా వేసి కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్మును మాజీ ఎమ్మెల్యే తన అనుచారులకు లబ్ది చేకూర్చారని మండిపడ్డారు. జగనన్న కాలనీకి తీసుకున్న స్థలాన్ని మంచి నీటి చెరువగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పిన గత పాలకుడు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తవ్వడమే కాకుండా బిల్లుల రూపంలో తన అనుచరులకు ప్రభుత్వ ఖజానాన్నే దోచి పెట్టారని గత పాలకుల ను దుయబట్టారు. జగనన్న కాలని అని చెప్పే ప్రభుత్వ స్థలాన్ని పూడ్చడానికి అంతకు ముందు మంచి నీటి చెరువు కోసం అని తీసుకున్న ప్రభుత్వం స్తలంలో మట్టి తవ్వుకొని అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు కుచ్చుటోపీ పెట్టారు అని దుయ్యబట్టారు. ప్రభుత్వ స్థలాన్ని పూడ్చడానికి ప్రభుత్వ స్థలాన్నే తవ్వి కోట్లు రూపాయలు బిల్లు లు చేసుకున్న వైనం పై ఎంక్వైరీ వేసి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలాన్ని త్రవ్వుకుంటుంటే చోద్యం చూస్తూ వూరుకున్న అదికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. కర్లపాలెం మండలం పెదగోళ్ళ పాలెం సచివాలయంలో పెదలైన దర్జీలకు ఇచ్చే సొమ్ము ను లక్షల్లో కాజేస్తే ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియ జేస్తే, మండలంలో అలాంటి దోపిడీ అవినీతి మళ్ళీ తిరిగి జరగకుండా ఉండటానికి ఆస్కారం ఉంటుంది అని కోరారు. ప్రజల దాహార్తి తీర్చటానికి గతంలో ఎంపీటీసీ లు చేతి పంపులకు నిధులు ఇవ్వండి మహాప్రభో అని మొర పెట్టుకుంటుంటే నిధులు లేవని గత పాలకులు మరియు అధికారులు సమాధానం చెప్పారని అధికారులపై మండిపడ్డారు. కర్లపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల సొమ్ముతో ఏసీ లు అమర్చుకుని విలాసవంతంగా తీర్చిదిద్దుకోవడానికి నిధులు ఎక్కడి నుండి వచ్చాయని అధికారులను ప్రశ్నించారు. ఎంపీటీసీ లుగా ఎన్నుకున్న ప్రజలకు శిరస్సు వంచి క్షమాపణలు కోరుకుంటునమ్మన్నారు. ఈ మూడు సంవత్సరాల నుండి ఎంపీటీసీ ల ప్రమేయం లేకుండా వాడుకున్న మండల పరిషత్ నిధులకు లెక్కలు చెప్పే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రస్తుత ఎంఎల్ఏ వేగేశన నరేంద్ర వర్మ రాజు ని విజ్ఞప్తి చేశారు. అవినీతి రహిత బాపట్ల గా చేస్తాను అని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అనటం ప్రజలు అందరూ స్వాగతించ దగిన విషయం అని ఎంపీటీసీ తాంద్ర తో పాటు సమావేశాన్ని బై కాట్ చేసిన ఎంపీటీసీ లు దొంతిబోయిన లక్ష్మి సాంబ్రాజ్యం, ఆసిఫ్ అలీ, రాతం శెట్టి లక్ష్మణ, చీరాల పద్మావతి, పులుగు సుబ్బా రెడ్డి, గొర్ల కమల, హై

# అధిక వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర గృహనిర్మాణ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి..**

నూజివీడు/ఏలూరు,జులై 19 రాయల్ జర్నలిజం ): రెండు రోజులనుండి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని మంత్రివర్యులు కొలుసు పార్థసారధి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నూజివీడు నియోజక వర్గ ప్రజలకు భారీ వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మా కార్యదర్శి దృష్టికి తెలియజేయాలని సూచించారు.తెలియజేసిన మరుక్షణమే సంబంధింత అధికారులను అదేశించి తక్షణ చర్యలు చేపడతామన్నారు .వరదల సమయంలో ముఖ్యంగా కలుషిత నీరు త్రాగడం ద్వారా అతిసార వ్యాధి వచ్చే అవకాశం ఉందనీ,కాచి చల్లార్చిన నేరు త్రాగడం మంచిదన్నారు. విద్యుత్ స్తంభాలు విరగడంతో విద్యుత్ అంతరాయం ,భారీ చెట్లు విరగడంతో రవాణా అంతరాయం కలగడం ప్రమాదాలు జరగడం మరియు విషసర్పాలు ఇళ్లలో ప్రవేశించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి ఆహార కొరత ఉన్న మరియు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన ఎటువంటి ప్రమాదం ఎదురైన వెంటనే మంత్రివర్యుల కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లాలని ,24 గంటలు మా సిబ్బంది మంత్రివర్యుల క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ,వారియొక్క సేవలు వినియోగించుకోవాలని నియోజకవర్గ ప్రజలకు మంత్రివర్యులు సూచించారు. వరదలకు సంబంధించిన పలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల ప్రభుత్వ శాఖల ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు .ప్రభుత్వ అధికారుల్లో ముఖ్యంగా వైద్య, రెవెన్యూ, విద్యుత్, రవాణా శాఖ, ఆహార భద్రత, ఎన్ డి అర్ ఎఫ్, శాఖల కు సంబంధించి అధికారులందరూ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ఏ విధమైన ఇబ్బందులకు గురికాకుండా కాపాడడానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు. నియోజక ప్రజలు ,జిల్లా ప్రజానీకం ఆదర్య పడకుండా వారి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేసారు.

24 గంటలు అందుబాటులో మంత్రివర్యుల కార్యదర్శి కాల్ చేయవలసిన నెంబర్: 8522007645,

# ముస్తాబాద్ బాబా దేవాలయంలో ఈనెల 21న గురుపూర్ణిమ వేడుకలు



విజయవాడ ,జులై 19 (రాయల్ జర్నలిజం): కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఆదివారం 21వ తేదీన గురు పౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి ట్రస్టీలు సీనియర్ జర్నలిస్టు నిమ్మ రాజు చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి స్వరూప శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రీతిగా శ్రీ చక్ర నవావర్ణార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర పూజ రుతికవారుణ, మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు, శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 కలసాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, లక్ష్మీ గణపతి పూర్ణాహుతి, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతాయని ఆలయ చైర్మన్ పద్మావతి తెలిపారు. యాజ్ఞాక బ్రహ్మ శ్రీకరం మురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ పద్మావతి కోరారు.

# జై ఆంధ్ర ( జై భారత్ ) నూతన జిల్లా, రాష్ట్ర కమిటీల ఏర్పాటు లో విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు





## రాష్ట్ర కమిటీ సభ్యులు కనకపూడి వెంకటేశ్వరరావు

నందిగామ : జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో నూతన జిల్లా కమిటీలు మరియు రాష్ట్ర కమిటీ ఏర్పాటు లో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మరియు జాతీయ కమిటీ సభ్యులు దాకానబోయిన వెంకటేశ్వరరావు విశిష్ట సేవలు అందిస్తున్నారని రాష్ట్ర కమిటీ సభ్యులు కనకపుడి వెంకటేశ్వర రావు తెలిపారు .గత నెల రోజులుగా జిల్లాల వారీగా అధ్యక్షులను నియమిస్తూ అక్టోబర్ 12న ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జరిగే జై భారత్ 3 వ వార్షికోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారని వెంకటేశ్వరరావు తెలిపారు .

# సాధారణ వ్యక్తిగా రహదారి పక్కన సాధారణ హొటల్లో టిఫిన్ చేసిన శాఖ మంత్రి నిమ్మల



పాలకొల్లు ,జులై 19 (రాయల్ జర్నలిజరే ): శుక్రవారం పాలకొల్లు నుంచి అమరావతి వెళ్ళుతుండగా మార్గమధ్యలో నరసాపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో రోడ్డు పక్కన ఉన్న సాధారణ హొటల్లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు టిఫిన్ చేసి అందర్నీని ఆశ్చర్యపరిచారు. సామాన్య వ్యక్తి గా గొడుగు పట్టుకుని హొటల్ కి వెళ్ళి స్వయంగా టిఫిన్ తీసుకుని ప్రజలతో కలిసి తింటూ మాటామంతి కలిపి,వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఎన్డీఏ ప్రభుత్వ పనితీరుతో పాటు సమస్యలపైన అడిగి తెలుసుకున్నారు.హొటల్ యజమాని కాగిత వేంకటేశ్వర రావు, సిబ్బందితో పాటు రోడ్డుపై సామాన్య ప్రజలను,చిరు వ్యాపారులను చిరునవ్వుతో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు పలకరించారు.

# ముంపు గురైన వరి నాట్లను పరిశీలించిన బండారు శ్రీనివాస్



ఆలమూరు, కొత్తపేట జూలై 19 రాయల్ జర్నలిజం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్లలో అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపుకు గురైన వరి నాట్లను కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఆలమూరు మండలం పినపళ్లలో ముంపు గురైన వరి నాట్లను ఆయన పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడారు. ఇంత భారీ స్థాయిలో ముంపుకి గురవుతున్న కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు ఏదేళుగా కాలువలు డ్రైన్లుకు రిపేర్లు చేయకపోవడం వల్ల పూర్తిగా మూసుకుపోయి మురుగునీరు దిగువకు వెళ్లడం లేదని రైతులు వివరించారు. ముంపు నష్టాలను వ్యవసాయ శాఖ అధికారులకు వివరించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ముంపు గురైన వరి నాట్లు పరిశీలనలో పినపల్ల సర్పంచ్ సంగీత సుభాష్, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, జనసేన పార్టీ నాయకులు నామాల సుబ్బారావు సూరపరెడ్డి సత్య సలాది జయప్రకాష్ నారాయణ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు తోట స్వామి తమ్మన భాస్కరరావు పడాల అమ్మిరాజు తోట వెంకటేశ్వర్లు గారపాటి త్రిమూర్తులు గారపాటి శ్రీనివాస్ మాకినీడి బాబి గుత్తుల నాగేశ్వరరావు గుత్తుల దుర్గాప్రసాద్ దేశభక్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 12న విజయవాడలో జై ఆంధ్ర( జై భారత్) 3వ వార్షికోత్సవం

**జాతీయ కమిటీ సభ్యులు దాకనబోయిన వెంకటేశ్వరరావు**



విజయవాడ : జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ( జై భారత్ )జాతీయ కమిటీ సభ్యులు డి వెంకటేశ్వరావు మాట్లాడుతూ అక్టోబర్ 12న ఎన్టీఆర్ జిల్లా విజయవాడ లో 3 వ వార్షికోత్సవం జరుగుతుంది అని డి వెంకటేశ్వరరావు తెలిపారు .ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్లో 20 జిల్లాల నుండి తెలంగాణలో 5 జిల్లాల నుండి కమిటీ సభ్యులు హాజరవుతారని ఆయన అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార శాఖకు చెందిన అధికారులు హాజరవుతారని తెలిపారు . దీనికి సంబంధించి విజయవాడ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ద్వారా తెలియజేయడం జరిగిందని వెంకటేశ్వరరావు అన్నారు

# పెట్రోల్ బంకులు కంపెనీ నిబంధనలను పాటించాలి

**సేల్స్ ఆఫీసర్లు తరచూ తనిఖీలు చేయాలి**

కొత్తపేట,జులై 18 (రాయల్ జర్నలిజం): పెట్రోల్ బంకుల్లో కంపెనీ నిబంధనలు అధికారిక ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తూనికలు కొలతలలో కూడా తేడా వస్తున్నాయి. పెట్రోల్ కల్తీ జరుగుతున్నట్టు వినియోగదారు నుండి ఆరోపణలు వస్తున్నాయి. కంపెనీ నిబంధనల ప్రకారం వినియోగదారులకి త్రాగే నీరు, టాయిలెట్స్, వాహనాలకు గాలి అందించవలసి ఉంది. బంక్ యజమాన్యం ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదు. కల్పించవలసిన సౌకర్యాలను కల్పించకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు.బంకు సంబంధించిన యజమాని అందుబాటులో ఉండటం లేదు. గుమస్తాలతో బంకును నిర్వహిస్తున్నారు. వినియోగదారుల నుంచి ఏ ఫిర్యాదు వచ్చినను సిబ్బందికి తెలియజేయవలసి వస్తుంది. ప్రయోజనం ఉండటం లేదు. అందువలన తరచూ బంకులు వద్ద గొడవలు జరుగుతున్నాయి. రెండు మూడు పెట్రోల్ పంపులు ఉన్నప్పటికీ అరకొర సిబ్బందితో ఒక పంపు ద్వారానే పెట్రోల్ విక్రయిస్తున్నారు. దానితో గంటలు తరబడి క్యూ లైన్ లో ఉండి పెట్రోలు కొట్టించుకునే పరిస్థితిలు అనేక మార్లు చోటు చేసుకుంటున్నాయి. పవర్ పెట్రోల్ పేరుతో మరో దోపిడి సాధారణ పెట్రోలు లేదంటూ పవర్ పెట్రోల్ పేరుతో వినియోగదారుల నుండి అధిక ధర వసూలు చేస్తున్నారు.వినియోగదారులకు ఇష్టం లేకుండానూ అయష్టంగానే అధిక ధర చెల్లించి పవర్ పెట్రోల్ పోయించుకుంటున్నారు.సాధారణ పెట్రోలు వాడుతూ ఒక్కొక్కసారి పవర్ పెట్రోల్ వినియోగించడం వలన ఇంజన్ దెబ్బతినే పరిస్థితి ఉంది. ఏదో ఒకటి మాత్రమే వాడాలి. మనకున్న భౌగోళిక పరిస్థితులు బట్టి పవర్ పెట్రోల్ అవసరంలేనే లేదు.పెట్రోల్ బంకుల్లో అధికారుల నిఘా కొరవడింది.పట్టించుకోకపోవడంతో పెట్రోల్ బంక్ యజమానులు ఇస్తానుసారంగా కార్యకలాపాలు సాగిస్తున్నారు.అధికారులు లబ్ధి పొందుతున్నారు కాబట్టే వినియోగదారుల నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చినను పట్టించుకోవడం లేదు.రెవిన్యూ, తూనికలు కొలతలు సేల్స్ అధికారులు విజిలెన్స్ డిపార్ట్ మెంట్, పౌరసరపర అధికారులు సంభదిత పెట్రోల్ కంపెనీ అధికారులు దృష్టి సారించి పెట్రోల్ బంకులలో నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని కొత్తపేట ...కంఠంశెట్టి శ్రీనివాస్ కోరుతున్నారు..

# ఇంట్లోకి చొరబడి.. కత్తితో పొడిచి

తిరుపతి : తిరునగరిలో ఓ వృద్ధురాలి హత్య కలకలం రేపింది.ప్రశాంతంగా ఉన్న కాలనీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తిరుపతికి చెందిన వ్యాపారవేత్త శ్రీనివాస్ తన కుటుంబంతో స్థానిక రాయల్ నగర్‌లో నివసిస్తున్నారు. బసవయ్య అండ్ సన్స్ పేరిట శానిటరీ మెటీరియల్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. భార్య రక్ష వ్యాపారంలో సహకారం అందిస్తుండగా..పెద్ద కుమార్తె ప్రేరణ దిల్లీలో బీబీఏ చదువుతోంది. రెండో కుమార్తె నియాతి స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. శ్రీనివాస్ తండ్రి బసవయ్య మూడేళ్ల కిందట చనిపోగా, తల్లి జయలక్ష్మి వారితో కలిసి ఉంటోంది. గురువారం సాయంత్రం ముసుగు వేసుకున్న దుండగుడు ఇంట్లోకి ప్రవేశించాడు. రెండో అంతస్తులో ఉన్న శ్రీనివాస్ తల్లి జయలక్ష్మి (70) వద్దకు వెళ్లి మెడపై కత్తితో కోశాడు. ఆమె రక్తం మడుగులో పడిపోగా తరువాత మొదటి అంతస్తులో ఉన్న ఆయన చిన్న కుమార్తె నియాతి మెడపై కత్తితో పొడిచాడు. బయటికి వెళ్లిన శ్రీనివాస్ భార్య రక్ష, పెద్ద కుమార్తె ప్రేరణ అప్పుడే ఇంటికి చేరడంతో ఇంట్లో ఉన్న దుండగుడు ప్రేరణ తలపై కత్తితో కొట్టి, రక్ష చేతిలో ఉన్న గేటు తాళాలు, ద్విచక్ర వాహన బీగాలు లాక్కుని పరారయ్యారు.గాయపడిన వారిని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. నియాతికి శస్త్రచికిత్స నిర్వహించారు.

# ఏపీకి శుభవార్తను వినిపించిన కేంద్ర ప్రభుత్వం




అమరావతి : ఏపీలోని రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు శుభవార్త చెప్పారు. విజయవాడ డివిజన్ పరిధిలో 40 రైళ్లకు కొత్తగా 30 రైల్వేస్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. ఈ స్టేషన్ల నుంచి రైల్వేకు ఎంత ఆదాయం వస్తుందనే విషయాన్ని పరిశీలించిన తర్వాత సంతృప్త స్థాయిలో ఉంటే హాల్టింగ్‌ను పొడిగిస్తారు. లేదంటే కేవలం ఆరు నెలలకు లేదంటే ఏడాది కాలం వరకు పరిమితం చేస్తారు. ఈనెల 20వ తేదీ నుంచి 26వ తేదీ లోపు దశలవారీగా హాల్టింగ్ సౌకర్యం ప్రారంభమవుతుంది.ప్రస్తుతం ఈ క్రింద పేర్కొన్న స్టేషన్లలో ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లను నిలుపుతారు. అలాగే ఆదాయంతోపాటు ప్రయాణికుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉంటే వీటిని అలాగే కొనసాగించడానికి అవకాశం ఉంది. దీనికి ఆయా ప్రాంతాల్లోని ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రజాప్రతినిధులతో రికమండేషన్ చేయించాల్సి ఉంటుంది. ఏయే స్టేషన్లలో ఏ రైళ్లు ఆగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రకాశం జిల్లా చినగంజాం రైల్వే స్టేషన్‌లో
పూరి–తిరుపతి (17479)
తిరుపతి–కాకినాడ టౌన్ (17249)
బిలాస్‌పూర్–తిరుపతి (17481) రైళ్లు ఆగుతాయి.
పల్నాడు జిల్లా పిడుగురాళ్ల, సత్తెనపల్లి, నడికుడి స్టేషన్లలో
భువనేశ్వర్–సికింద్రాబాద్ (17015)
భువనేశ్వర్–సికింద్రాబాద్ (17015) రైళ్లు ఆగుతాయి.
గుంటూరు జిల్లా మంగళగిరిలో
లింగంపల్లి– నర్సాపూర్ (17256)
చెంగల్పట్టు–కాకినాడ (17643)
ప్రకాశం జిల్లా గిద్దలూరు స్టేషన్‌లో
ధర్మవరం–రేపల్లె (17216) ఆగుతుంది.
సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి స్టేషన్లలో
నాగర్‌సోల్–నర్సాపూర్ (17232) రైలు ఆగుతుంది.
భీమడోలు స్టేషన్ లో
గుంటూరు–రాయగడ (17243)
పుట్లచెరువు స్టేషన్ లో
గుంటూరు–నరసాపూర్ (17281)
గూడూరు జంక్షన్‌లో
కాత్రా–కన్యాకుమారి (16318)
పసివేదల స్టేషన్‌లో
విజయవాడ–కాకినాడ పోర్టు (17257)
ఉప్పులూరు స్టేషన్ లో
విజయవాడ–మచిలీపట్నం ( 07866)
మార్కాపురం రోడ్డు స్టేషన్‌లో
ధర్మవరం–మచిలీపట్నం (17216)
న్యూ గుంటూరు స్టేషన్‌లో
చెంగల్పట్టు–కాకినాడ (17643)
కంభం స్టేషన్‌లో
యశ్వంత్‌పూర్–మచిలీపట్నం (17212)

# తిరుమల బాలాజీ భవన్ హోటల్ లైసెన్స్ రద్దు, శ్రీ వారితో పెట్టుకుంటే ఇంతే



అమరావతి : కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువు తీరిన తిరుమలకు ప్రతిరోజు వేల సంఖ్యలో వెలుతున్న భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. నెలకు దాదాపుగా 25 లక్షల మంది తిరుమలలోని శ్రీవారిని దర్శించుకుంటున్నారు. తిరుమల భక్తులను టార్గెట్ చేసుకుని వ్యాపారం చేస్తున్న హోటల్ నిర్వాహకులకు టీటీడీ ఈవో శ్యామలరావు సినిమా చూపిస్తున్నారు. టీటీడీ నిర్ణయించిన ధరల కంటే రెండింతలు, కొందరు అయితే మూడింతలు ధరలు పెట్టి హోటల్ లో వ్యాపారం చేస్తూ భక్తులకు ఆహారం విక్రయిస్తున్నారని, ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కొన్ని నెలల క్రితం వరకు భక్తులు ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. తిరుమలలోని శ్రీవెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ప్రసాదం తినడానికి వీలుకాని భక్తులు తిరుమలలో హోటల్ కు వెళ్లి టిఫిన్, భోజనాలు చేస్తున్నారు. పోటీకి వెళ్లి ఎంతకంటే అంతకు వేలంలో హోటల్ లైసెన్స్ లు దక్కించుకున్న కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెట్టి శ్రీవారి భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు అనే విషయం బహిరంగ రహస్యమే. ఇంతకాలం హోటల్ యజమానులతో కుమ్మక్కు అయ్యి భక్తుల ఫిర్యాదులను చూసిచూడనట్లు వ్యవహరించిన అధికారులకు కూడా ఇపుడు దడ మొదలైయ్యింది. టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శ్యామలరావు తిరుమలలోని హోటల్స్ మీద పంజా విసిరారు. గురువారం తిరుమలలో ఆకస్మికంగా తనిఖీలు చేసిన టీటీడీ ఈవో శ్యామలరావు సదరు హోటల్ యజమానులకు పట్టపగలు చుక్కలు చూపించారు. హోటల్ లో టిఫిన్, భోజనం చేస్తున్న భక్తులు నేరుగా టీటీడీ ఈవోకు, అక్కడే ఉన్న అధికారులకు హోటల్ యజమానుల మీద అనేక ఫిర్యాదులు చేశారు. తిరుమలలోని కొందరు హోటల్ యజమానులు చేస్తున్న ప్రత్యక్ష దోపిడీ గురించి నేరుగా సమాచారం తెలుసుకున్న టీటీడీ ఈవో శ్యామలరావు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సీరియస్ అయ్యారు. ఇంత జరుగుతున్నా మీరు ఏం చేస్తున్నారు అంటూ సంబంధిత అధికారులను టీటీడీ ఈవో శ్యామలరావు అక్కడే నిలదీశారు. ఈ దెబ్బకు తిరుమలలో పలు హోటల్స్ మూతపడ్డాయి. తీగలాగితే డొంక కదిలిందని ఇంతకాలం చేతివాటం చూపించిన కొందరు టీటీడీ అధికారుల అసలు భాగోతం బయటకు వచ్చింది. శ్రీవారి భక్తులకు న్యాయం చేస్తామని చెప్పిన టీటీడీ ఈవో శ్యామలరావు అక్కడే భక్తులకు హామీ ఇచ్చారు. లైసెన్స్ ఫీజు సకాలంలో చెల్లించని కారణంగా తిరుమలలోని తొమ్మిది పెద్ద హోటల్ (కాంటీన్)లలో ఒకటైన, కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలోని బాలాజీ భవన్ హోటల్ లైసెన్స్ ను టీటీడీ రద్దు చేసింది. ప్రస్తుతం హోటల్ చెల్లించవలసిన లైసెన్స్ ఫీజు రూ. 76,04,196. ఇందుకు సంబంధించి జూన్ నెలలో సదరు హోటల్‌కు తుది నోటీసులు జారీ చేయడమైనది. పలుమార్లు నోటీసులు జారీ చేసినా, లైసెన్సు ఫీజు చెల్లించనందుకు హోటల్ లైసెన్స్‌ను రద్దు చేశారు. టీటీడీ రెవెన్యూ, హెల్త్, విజిలెన్స్ అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందం ఆ హోటల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ప్రయాణికులకు బిగ్ అలర్ట్: అడ్వైజరీ జారీ చేసిన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్




అమరావతి : ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సర్వీసులు స్తంభించిపోయాయి. గ్లోబల్ అవుటేజ్ ఏర్పడింది. ప్రత్యేకించి మైక్రోసాఫ్ట్ విండోస్, ల్యాప్‌టాప్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఆస్ట్రేలియా, అమెరికా సహా అనేక దేశాల్లో విండోస్ 10 సాఫ్ట్‌వేర్ మొత్తం క్రాష్ అయింది. ఉన్నట్టుండి కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్ పని చేయడం మానేశాయి. పర్సనల్ కంప్యూటర్‌లో సమస్యలు తలెత్తాయని, రీస్టార్ట్ చేయాల్సిన అవసరం ఉందంటూ బ్లూ స్క్రీన్ మెసేజ్ ప్రత్యక్షం కావడం వినియోగదారులకు కలవరపాటుకు గురి చేసింది. రీస్టార్ట్ చేసినా మళ్లీ మళ్లీ అదే స్క్రీన్ కనిపించడం యూజర్లు ఆందోళనకు గురయ్యారు. చాలామంది యూజర్లు తమ బ్లూ స్క్రీన్‌కు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనికి కారణాలు లేకపోలేదు. కొత్త క్రౌడ్‌స్ట్రైక్ అప్‌డేట్ కారణంగా ఈ సమస్య తలెత్తింది. క్రౌడ్‌స్ట్రైక్ అప్‌డేట్ అసంపూర్తిగా లోడ్ కావడం, విండోస్ 10 సాఫ్ట్‌వేర్ దీనికి సపోర్ట్ చేయకపోవడం, అన్–ఇన్‌స్టాల్ మెసేజీలు రావడం వంటి కారణాల వల్ల బ్లూ స్క్రీన్ ప్రత్యక్షమౌతున్నట్లు అంచనా వేస్తోన్నారు. మైక్రోసాఫ్ట్ విండోస్ క్రాష్ కావడం విమాన సర్వీసులపైనా తీవ్ర ప్రభావం చూపింది. తీవ్రంగా అస్తవ్యస్తం అయ్యాయి. దీని ప్రభావం భారత్‌పైనా పడింది. సర్వీస్ ప్రొవైడర్‌కు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్యల వల్ల బుకింగ్, చెక్–ఇన్ సహా ఆన్‌లైన్ సేవలు కొన్ని తాత్కాలికంగా అందుబాటులో ఉండట్లేదని భారత్‌కు చెందిన ఆకాశ, ఇండిగో, స్పైస్‌జెట్.. వంటి పలు పౌర విమానయాన సంస్థలు వెల్లడించాయి. విమానాశ్రయాల్లో మాన్యువల్ చెక్–ఇన్, బోర్డింగ్ సేవలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నాయి. దేశ రాజధానిలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ల కార్యకలాపాలు ప్రభావితం అయ్యాయి. గ్లోబల్ ఐటీ అవుటేజ్ వల్ల విమానయాన సంస్థల సేవలు ప్రభావితం అయ్యాయని పేర్కొన్నాయి. ఫ్లైట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలిపాయి.

# పంచె కట్టున్నాడని రైతుకు నో ఎంట్రీ.. మాల్ మూసివేత




న్యూఢిల్లీ : ఈ మధ్య కాలంలో మనిషి డబ్బు, దర్పాన్ని బట్టి సమాజంలో గౌరవం ఇస్తున్నారు. ఇటీవల కొన్ని షాపింగ్ మాల్స్, రెస్టారెంట్స్, రిసార్ట్స్ లో మనిషి వేషభాషలు చూసి అనుమతి ఇస్తున్నారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన వారిని అగౌర పరుస్తున్నారు. ఆ మధ్య ఓ మహిళ చీరకట్టుతో రెస్టారెంట్ కి వెళితే అక్కడ మహిళా, సెక్యూరిటీ లోపలికి అనుమతివ్వకుండా అవహేళన చేశారు. అలాంటి సంఘటన ఓ షాపింగ్ మాల్ లో చోటుసుకుంది. ఓ రైతు పంచె కట్టుతో మాల్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా సెక్యూరిటీ ఆయన్ని ఆపాడు. ఈ విషయాన్ని ఆయన కొడుకు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడంతో షాపింగ్ మాల్ యాజమాన్యానికి తగిన శాస్తి జరిగింది. వివరాల్లోకి వెళితే. ధోతీ కట్టి మాల్ లోకి వచ్చిన రైతన్నను నిరాకరించిన బెంగుళూరు ఘటన యావత్ దేశంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మాల్ లో తమ వద్ద సినిమా టికెట్ ఉన్నప్పటికీ తన తండ్రి ధోతీ కట్టి వచ్చాడని జీటీ మాల్ లోకి అనుమతించలేదని పెద్దాయన కొడుకు ఈ ఘటన వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అంతే ఆ వీడియో కాస్త వైరల్ అయ్యింది. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి మాల్ యాజమాన్యం రైతన్నకు క్షమాపణలు చెప్పింది. అయినా విషయం అక్కడితో ఆగలేదు.. అన్నదాతకు జరిగిన అవమానంపై రైతు సంఘాలు భగ్గుమన్నాయి. ఈ విషయం గురించి యావత్ దేశం మొత్తం చర్చనీయాంశం కావడం.. రాజకీయంగా దుమారం రేగింది. చివరికి అధికారులు జోక్యం చేసుకొని మాల్ పై చర్యలకు ఉపక్రమించారు. అంతేకాదు రైతుకు ఎంట్రీ నిరాకరించిన మాల్ యజమాని, సెక్యూరిటీ గార్డుపై కేసు నమోదు అయ్యింది. పోలీసులు చర్యలు తీసుకోకుండా పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని రైతు నాయకులు హెచ్చరించడంతో సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు పోలీసులు. తాత్కాలికంగా మాల్ ని మూసివేశారు. వారం రోజుల పాటు మాల్ ని మూసి వేయాల్సిందిగా కర్ణాటక ప్రభుత్వం ఆదేశించింది. రైతన్న జోలికి వస్తే ఇలాగే తగిన శాస్తి జరుగుతుందని నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# "చైల్డ్ పోర్నోగ్రఫీ" చూడటం నేరం కాదు..




న్యూఢిల్లీ : "చైల్డ్ పోర్నోగ్రఫీ"ని చూడటం నేరం కాదని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఇది నేరాన్ని ఆకర్షించదని కర్ణాటక హైకోర్టు తీర్పు చెప్పింది. పిల్లల అశ్లీల వెబ్‌సైట్‌ని 50 నిమిషాలు చూశాడనే ఆరోపణలతో ఒక వ్యక్తిపై నమోదైన కేసును కర్ణాటక హైకోర్టు తోసిపుచ్చింది. పిటిషనర్‌పై అశ్లీల వెబ్‌సైట్ చూశాడని ఆరోపణలు వచ్చాయి. "కోర్టు దృష్టిలో ITచట్టంలోని సెక్షన్ 67B ప్రకారం వాటిని ప్రసారం చేయడం, షేర్ చేయడం నేరం. దీనికి మించి పిటిషన్‌కి వ్యతిరేకంగా ఎలాంటి ఆరోపణలు లేవు. 2008లోని సెక్షన్ 67B ప్రకారం వాటిని వీక్షించడం నేరం కాదు" అని జస్టిస్ నాగప్రసన్నతో కూడిన సింగిల్ బెంచ్ తీర్పును ఇచ్చింది. ఈ కేసు నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి ఉపశమనం కలిగించింది. బెంగళూర్ హొసాకోట్‌కి చెందిన 46 ఏళ్ల వ్యక్తి ఇనాయతుల్లా ఎన్, మార్చి 23, 2022న పిల్లల అశ్లీల వీడియోలను వీక్షించాడని ఆరోపించారు. ఈ సంఘటనని సైబర్ టిప్‌లైన్ గుర్తించింది. ఇనాయతుల్లా మొబైల్ నంబర్ ఐపీ అడ్రస్‌ని ట్రాక్ చేసిన తర్వాత మే 3, 2023న అధికారికంగా ఫిర్యాదు నమోదు చేయబడింది. ఐటీ చట్టంలోని సెక్షన్ 67%దీ% కింద క్రిమినల్ ప్రొసీడింగ్‌లను ప్రారంభించింది. అయితే, ఈ కేసు ఈ చట్టం కిందకు వస్తుందా..? లేదా..? అనేదానిపై కోర్టు విచారించింది. పిల్లలకు సంబంధించిన అశ్లీల వీడియోలను ప్రసారం చేయడం, ప్రచురించడం నేరం. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎలాంటి కంటెంట్‌ని ప్రసారం చేయడం లేదా ప్రచురించడం చేయలేదని, కేవలం వీక్షించాడని పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టులో వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ ఎం నాగప్రసన్న, ఐటీ చట్టంలోని 67బీలో పేర్కొన్న ప్రమాణాలకు అనుగుణంగా ఆరోపణలు లేవని తేల్చారు. ఈ చట్టం ద్వారా అశ్లీల వీడియోలు ప్రసారం లేదా ప్రచురించే వారిని మాత్రమే టార్గెట్ చేస్తుందని, వీక్షించే వారిని కాదని కోర్టు పేర్కొంది.

# మాజీ సీఎం జగన్ కాన్వాయ్ ను అడ్డుకున్న పోలీసులు!



వినుకొండ : వెళుతున్న ఏపీ మాజీ సీఎం జగన్ కాన్వాయ్ ను పోలీసులు అడ్డుకున్నారు. ఆయనతో పాటు బయలు దేరిన వైసీపీ నాయకుల వాహనాలను నిలిపివేశారు. బుధవారం అర్థరాత్రి నడిరోడ్డుపై హత్యకు గురైన వైసీపీ కార్యకర్త షేక్ రషీద్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ వినుకొండకు బయలుదేరారు. వర్షం కారణంగా రోడ్డు మార్గం ద్వారా బయలుదేరడంతో ఆయన వెంట వైసీపీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సహా ఇతర నాయకులు పదుల సంఖ్యలో కాన్వాయ్ తో బయలుదేరారు. అయితే వీరందరినీ పోలీసులు ఎక్కడికక్కడ రోడ్లపైనే నిలిపివేశారు. వినుకొండలో 144 సెక్షన్ అమలులో ఉండటంతో ఎలాంటి ర్యాలీలు, ప్రదర్శనలకు అనుమతి లేదు. దీంతో మాజీ సీఎం కాన్వాయ్ ను పోలీసులు ఆపారు. ఆయనతో పాటు వినుకొండకు బయలుదేరిన వైసీపీ నాయకుల వాహనాలను తాడేపల్లి, మంగళగిరి, గుంటూరుతో సహా పలు ప్రాంతాల్లో పోలీసులు అడ్డుకున్నారు. పోలీస్ సెక్యూరిటీ నడుమ జగన్ మోహన్ రెడ్డిని మాత్రమే అనుమతించడంతో.. ఆయన మరొక వాహనంలో బయలుదేరారు. దీనిపై గుంటూరు ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి స్పందిస్తూ.. వినుకొండలో 144 సెక్షన్ అమలులో ఉందని, ఎలాంటి ర్యాలీలకు, ప్రదర్శనలకు అనుమతి లేదని తెలిపారు. వైసీపీ నేత జగన్ వచ్చి పరామర్శించవచ్చు. కానీ జనసమీకరణకు, ప్రదర్శనకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనవసరంగా ఎవరూ రోడ్లపైకి రావద్దని ఐజీ పేర్కొన్నారు. కాగా పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో ముండ్లమూరు బస్టాండ్ వద్ద నడిరోడ్డుపై షేక్ రషీద్ అనే యువకుడిని, షేక్ జిలానీ అనే వ్యక్తి అందరూ చూస్తుండగానే దారుణంగా హత్య చేశాడు. అయితే వీరిద్దరూ గతంలో మిత్రులేనని, ఖాన్ ముఠాలో సభ్యులుగా ఉన్నారని పోలీసులు విచారణలో వెల్లడైంది.

# మహిళలకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ - రూ.5 లక్షల వరకూ వ్యక్తిగత రుణాలు



అమరావతి : ఏపీ ప్రభుత్వం మహిళలకు మరో గుడ్ న్యూస్ అందించేందుకు సిద్ధమవుతోంది. డ్వాక్రా సంఘాలకు మరింత చేయూతనిచ్చేలా అడుగులు వేస్తోంది. పొదుపు సంఘాల్లోని మహిళల జీవనోపాధి కల్పనకు బ్యాంకుల ద్వారా ఇస్తోన్న గ్రూప్ రుణాలతో పాటు వ్యక్తిగత రుణాలు సైతం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో లక్షన్నర మంది డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు రూ. 2 వేల కోట్ల మేర వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని సెర్ప్ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా బ్యాంకులతో మాట్లాడి ఒక్కో సభ్యురాలికి రూ. లక్ష నుంచి రూ. 5 లక్షల వరకూ రుణంగా ఇప్పిస్తారు. సంఘంలో ఒకేసారి గరిష్టంగా ముగ్గురికి రుణాలు అందించే వెసులుబాటు ఉంది. ఇప్పటికే ఏదైనా జీవనోపాధి ఉన్న వారికి, కొత్తగా ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ఈ రుణాలు అందిస్తారు.

**'భవిష్యత్తులో రూ. 10 లక్షలు'**

రాష్ట్రంలో 1.35 లక్షల మందికి రూ.లక్ష మేర, 15 వేల మందికి రూ. 5 లక్షల రుణాలు అందించనున్నారు. లబ్ధిదారుల ఆసక్తి, వారి జీవనోపాధి యూనిట్ ఏర్పాటు వ్యయానికి అనుగుణంగా ఈ రుణాన్ని భవిష్యత్తులో రూ. 10 లక్షలకు కూడా పెంచుతామని అధికారులు వెల్లడించారు.

**కేంద్ర పథకాలకు..**

డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) పథకాలను దీనికి అనుసంధానించాలని నిర్ణయించింది. ఈ పథకం కింద ఎంపిక చేసిన జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకున్న వారికి రుణంలో 35 శాతం రాయితీ వర్తిస్తుంది. ఉదాహరణకు రూ.లక్ష రుణం తీసుకుంటే వారికి రూ. 35 వేలు రాయితీ కింద మినహాయిస్తారు. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారులు నెలవారీ వాయిదా పద్ధతిలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఎంపిక చేసిన యూనిట్లను జీవనోపాధిగా ఎంచుకునే వారికి మాత్రమే ఈ వెసులుబాటు ఉంటుంది.

**35 శాతం రాయితీ వర్తించే యూనిట్లు**

కారంపొడి, పసుపు, మసాలా పొడి ప్యాకింగ్ యూనిట్‌తేనె తయారీబేకరీ, స్వీట్ షాక్‌ఐస్ క్రీమ్ యూనిట్‌ఊరగాయల తయారీ, ప్యాకింగ్ యూనిట్‌వెజిటబుల్ సోలార్ డ్రయ్యర్‌అప్పడాల తయారీ యూనిట్‌భోజనం ప్లేట్ల తయారీ యూనిట్‌డెయిరీ, పౌల్ట్రీ యూనిట్‌డీజే సౌండ్ సిస్టమ్ వంటి యూనిట్లను రూ.లక్ష నుంచి రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసుకోవచ్చు. వీటికి 35 శాతం రాయితీ వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అధికారంలోకి రాగానే పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ ఉద్యోగాల భర్తీ వంటి కీలక హామీలు నెరవేర్చింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Bengaluru Mall Sealed For 7 Days By Karnataka Government; Know The Reason



On Thursday, the Karnataka government ordered the closure of a mall in Bengaluru for seven days following an incident where a farmer was reportedly denied entry due to wearing a 'dhoti' and a white shirt.This incident sparked widespread condemnation from members of the Legislative Assembly across various political parties.G.T. Mall is situated on Magadi Main Road in Bengaluru. The Karnataka government strongly condemned the alleged insult to the farmer, describing it as a clear violation of dignity and self-respect that cannot be tolerated.Urban Development Minister Byrathi Suresh informed the House that he consulted with the BBMP commissioner regarding potential actions. He asserted that the government possesses the necessary authority, and immediate legal actions will be taken against the G.T. World mall. He emphasized that the mall would be closed for seven days.Social Welfare Minister H C Mahadevappa condemned the incident, highlighting the importance of self-respect and dignity for every individual. He assured that the government would take appropriate action.The incident occurred on Tuesday when Fakeerappa, visited the mall with his wife and son to watch a movie at a multiplex. He donned a white shirt and 'panche' (dhoti). According to reports, a security staff member at the mall informed him and his son that entry in a 'panche' was not allowed and asked him to wear trousers instead.Earlier, Assembly Speaker U T Khader had raised the issue in the Legislative Assembly, urging the government to take decisive action.

# FASTag update: Pay double the fee if FASTag not stuck on front windshield



